క్లుప్తంగా

గుండెపోటుతో ఆశా కార్యకర్త మృతి



అరుణ జ్యోతి(ఫైల్)

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామ పంచాయతీలో ఆశ కార్యకర్తగా పని చేస్తున్న మచ్చ అరుణ జ్యోతి (45)గుండెపోటుకు గురై శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందింది. గురువారం విధులను ముగించుకొని ఇంటికి వచ్చిన అరుణ జ్యోతి రాత్రి 9గంటల సమయంలో చాతిలో నొప్పిగా ఉందంటూ భర్త సైదులుకు చెప్పి కుప్పకూలి పడిపోయింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి భర్తతో పాటు ఇద్దరు కుమారులున్నారు. గ్రామంలో ఆశా కార్యకర్తగా అంకిత భావంతో పనిచేస్తున్న అరుణ జ్యోతి అకాల మృతిని తోటి ఆశ కార్యకర్తలు కన్నీటి పర్వతం అవుతున్నారు. ఆమె మృతదేహాన్ని సహచర ఆశకార్యకర్తలు ఆమె కుటుంబాన్ని పరామర్శించి నివాలులర్పించడంతో పాటు సంతాపం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆశా కార్యకర్త కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని కార్యకర్తలు కోరుతున్నారు.

ఓంకార్‌కు నివాళి



ఓంకార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంసీపీఐయూ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మద్దికాయల ఓంకార్ ఆశయాలను సాధించాలని ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి వస్కుల మట్టయ్య అన్నారు. శుక్రవారం ఓంకార్ 17వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో నాయకులు వీరపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, బంటు వెంకటేశ్వర్లు, కనకయ్య, చంద్రకళ, మోహన్‌నాయక్, మంద మల్లేష్, రామాంజి, జ్యోతి ఉన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

దేవరకొండ : స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం జీవీకే ఎంఆర్ఐ 108 ఆధ్వర్యంలో సిబ్బంది సీపీఆర్‌పై ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ఏ విధంగా సీపీఆర్ చేయాలో ప్రాక్టికల్‌గా చేసి చూపించారు. అత్యవసర సమయాల్లో స్పృహ కోల్పోయిన వ్యక్తికి సీపీఆర్ నిర్వహించి ప్రాణాలు నిలబెట్టవచ్చన్నారు. 108 సిబ్బంది గౌస్‌పాషా, రవినాయక్, సైదులు, అమరేందర్‌లు అవగాహన కల్పించారు. దేవరకొండ ఏడీఎం పడాల సైదులు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అన్నివేళలా అప్రమత్తంగా ఉండాలి

నాగార్జునసాగర్ : అత్యవసర సమయంలో ఆస్పత్రికి చేర్చడంలో 108 అంబులెన్స్ కీలమని రాష్ట్ర సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆడిట్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నాగార్జునసాగర్‌లోని 108 అంబులెన్స్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యపరికరాల పనితీరు, మెడికల్‌కిట్లు,మందుల లభ్యతను సమీక్షించారు. సిబ్బంది పనితీరు, వాహన నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే ఈఎమ్‌టీలు, పైలట్లు ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ మధు,108 సిబ్బంది శంకర్,రాకేష్‌లు ఉన్నారు.

బీఎస్ఎన్ఎల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ టౌన్ : బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న డిజిటల్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీఎస్ఎన్ఎల్ ఏజీఎం రాములు, ఎస్‌డీఈ వెంకటేష్, జెటీఓ రవినాయక్ అన్నారు. శుక్రవారం బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ అకౌంట్స్ మేనేజర్ రమావత్ శ్రీను పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

మిర్యాలగూడ టౌన్ : సౌత్ ఇండియా కరాటే చాంపియన్ షిప్‌లో మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎస్ఆర్‌డీసీ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. శుక్రవారం ప్రతిభ కనబర్చిన ఆ విద్యార్థులను ఆ పాఠశాల జోనల్ ఇన్‌చార్జ్ స్నేహలత, ప్రిన్సిపాల్ జానీలు ప్రత్యేకంగా అభినందించారు. అభినందించిన వారిలో బీఎంఎస్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

మిర్యాలగూడ అర్బన్ : 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లులను ఆమోదించాలని కోరుతూ రాజ్ ముట్టడికి వెళ్లిన సీపీఎం నాయకులను అరెస్ట్ చేయడం సరికాదని ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం అక్రమ అరెస్ట్‌లకు నిరసనగా మిర్యాలగూడ పట్టణంలో నల్లజెండాలతో సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వినాయక్, కోట్ల శ్రీనివాసరెడ్డి, గోవిందరెడ్డి, సూర్యం, రామకృష్ణ, చౌగాన్ని వెంకన్న, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యం వర్షం.. రైతులకు నష్టం

- చేనుపైనే తడిసి ముద్దవుతున్న పత్తి
- మిరప చేలకు తెగుళ్ల బెడద
- నేలకొరుగుతున్న వరిచేలు



పెద్దవూరలో చేనుపైనే తడిసిన పత్తి



జయరాంతండాలో నేలకొరిగిన వరి చేను

పెద్దవూర : మండలంలో తొమ్మిది రోజులుగా వర్షాలు పిలిస్తే పలుకుతున్నాయి. నిత్యం కురుస్తున్న వర్షాలకు మండల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే చేనుపైనే పత్తి తడిసి ముద్దయ్యింది. ఒకరోజు తెరపి ఇచ్చిన వర్షం శుక్రవారం సాయంత్రం మరలా భారీ వర్షం కురిసింది. ఇలా మరో రెండు, మూడు రోజులు కురిస్తే మొలకెత్తే ప్రమాదం ఉంది. వాతావరణం విచిత్రంగా పగలు ఎంతో కొంత ఎండలు కాయడం, రాత్రి అయితే ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే భూముల్లో పదును ఎక్కువై జాలు వారుతుండటంతో చిన్నపాటి వర్షం వచ్చిన వరదలు ముంచెత్తుతున్నాయి. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించటంతో రైతులు హడలిపోతున్నారు. ప్రస్తుతం కోత దశలో ఉన్న వరి, చేతికొచ్చిన పత్తి పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఇంకా వానలొస్తే పత్తి, వరి, మిరప పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లనుందని రైతులు భయాందోళనలు చెందుతున్నారు.

పత్తి నాణ్యతకు దెబ్బే..

నాన్ ఆయకట్టు ప్రాంతమైన పెద్దవూర మండలంలో ప్రతి సంవత్సరం పత్తిసాగును అధిక విస్తీర్ణంలో సాగుచేస్తుంటారు. గతేడాది మిరపకు రేటు లేకపోవడం, దిగుబడులు తగ్గడంతో ఈ యేడాది మండలంలో 22వేల ఎకరాలలో పత్తిని సాగు చేశారు. పత్తి నాణ్యతగా ఉండి 8నుంచి 12శాతం లోపు తేమ ఉంటే కింటాకు రూ.8110లు సీసీఐల ద్వారా ప్రభుత్వం చెల్లిస్తుంది. రోజు కురుస్తున్న వర్షాలకు పత్తి తడిసి చేనుపైనే ముద్దవ్వడం, మరలా పగలు కాస్తున్న ఎండలకు ఆరిపోవడంతో పత్తిలో నాణ్యత పూర్తిగా దెబ్బతింటుంది. దీంతో పత్తికి ప్రభుత్వం అందిస్తున్న మద్దతుధరను పొందలేకపోతున్నారు. తడిసి నాణ్యత దెబ్బతిన్న పత్తిని రైతులు ఆరుముడిగా గ్రామాల్లోనే దళారులకు క్వింటా రూ.5వేల లోపు విక్రయిస్తున్నారు. పత్తి అంతా చేలపైనే ఉంది. ఒక్కసారి భారీ వర్షం వచ్చిందంటే నాలుగైదు రోజులు రేగడి భూములకు పోయే పరిస్థితి ఉండదు. అలాంటిది రోజూ వర్షం కురుస్తుంటే పరిస్థితి ఎలా ఉంటుందో ఇట్టే అర్థం అవుతుంది. జూన్ నెల ప్రారంభంలో వేసిన రైతులు రెండోతీతకు సిద్ధమవ్వగా, ఆ తర్వాత వేసిన రైతులు మొదటి తీతకు సన్నద్ధమవుతున్నారు. ఎడతెరిపి లేకుండా రెండు, మూడు రోజుల పాటు వర్షాలు పడితే పత్తి చేనుపైనే తడిసి మొలకలు వచ్చే ప్రమాదం ఉంది. ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత పరిస్థితుల్లో ఇంకా వానలు పడితే ఎలా..? అనే భయం రైతుల్లో ఉంది.

కోత దశలో వరి

నాన్ ఆయకట్టు ప్రాంతమైనా బోర్లు, బావులు, చెరువులు, వాగులు, ఏమ్మార్పీ కాలువల కింద మండలంలో ఈ వానాకాలంలో 10వేల ఎకరాలకు పైగా వరిని సాగుచేశారు. కొన్ని ప్రాంతాల్లో వరి కోత దశలో ఉన్నాయి. నిత్యం కురుస్తున్న వర్షాలతో కోతకు వచ్చిన వరి చేలు నేలవారుతున్నాయి. ఇలాగే వానలు కురిస్తే వడ్లు రంగుమారి నాణ్యత దెబ్బతినడంతో పాటు మొలకెత్తే అవకాశాలు ఉన్నాయి.

మిర్చికి తెగుళ్ల పీడ..

మండలంలో వానాకాలంలో వెయ్యి ఎకరాలకు పైగా మిరపను సాగుచేశారు. గతేడాది మిరపకు సరైన రేటు లేకున్నా ఈ ఏడాదైనా రేటు కలిసొస్తుందన్న ఆశతో రైతులు మిరప సాగువైపు ఆసక్తి చూపారు. మండంలోని బట్టుగూడెం, గర్నెకుంట, వెల్మగూడెం, నాయినవానికుంటతండా, పెద్దవూర, పెద్దగూడెం, తెప్పలమడుగు, లింగంపల్లి తదితర గ్రామాలలో మిరప పంటను అధికంగా సాగు చేశారు. ప్రస్తుతం మిరప పూత దశలో ఉంది. అధిక వర్షాలతో మిరప మొక్కలు జాలు పట్టి పోయాయి. ఇలాగే వర్షాలు కురిస్తే పంటకు తెగుళ్లు ఆశించే ప్రమాదం ఉంది. ప్రధానంగా వేరుకుళ్లు ఆశిస్తే మొక్క దెబ్బతింటుందని రైతులు చెబుతున్నారు.

పత్తి నాణ్యత దెబ్బతింటుంది



జూన్ మొదటి వారంలో పత్తిని సాగు చేశాను, అధిక పెట్టుబడులు పెట్టి సాగు చేయడంతో బాగానే పండింది. పత్తి మొదటితీత సమయంలోనూ వర్షంతో చేనుపైనే తడిసింది. ప్రస్తుతం రెండోతీత తీద్దామని అనుకుంటుండగానే రోజు వర్షం వచ్చి చేనుపైనే తడిసి ముద్దయ్యింది. పత్తి అంతా చేనుపైనే ఉంది. వర్షాలతో పత్తి నాణ్యత దెబ్బతినడంతో పాటు, మొలకెత్తే ప్రమాదం పొంచి ఉంది.

– కూన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, రైతు, బట్టుగూడెం

సమస్యల పరిష్కారానికే 'జనహిత'

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : ప్రజా సమస్యల పరిష్కారానికే జనహిత కార్యక్రమం చేపట్టినట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. శుక్రవారం దేవరకొండ మండల పరిధిలోని జటావత్‌తండా, కొర్రతండాలో ఆయన ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా తండాల్లో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. స్థానిక సమస్యలను విన్న ఎమ్మెల్యే బాలునాయక్ అక్కడినుండే సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలంపల్లి నర్సింహ, లోకసాని శ్రీధర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, బిక్కునాయక్, జీవన్ రెడ్డి, రాంసింగ్, అధికారులున్నారు.

సంతకాల సేకరణ ఉద్యమంగా చేపట్టాలి

బీజేపీ చేసిన ఓటు చోరీలపై ప్రజలకు అవగాహన కల్పించేలా నిర్వహిస్తున్న సంతకాల సేకరణ ఉద్యమంగా చేపట్టాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం కొర్రతండాలో నిర్వహించిన ఓట్ చోర్ సంతకాల సేకరణలో ఆయన పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

దేవరకొండ మండలంలోని ఇద్దంపల్లికి చెందిన పలువురు వివిధ పార్టీల నుంచి శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్‌రెడ్డి, ముక్కమళ్ల వెంకటయ్య, శ్రీలత, రాంసింగ్, వైఎస్ కరుణాకర్,వెంకటయ్య, వాసు, ముత్తయ్య ఉన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



దుర్గారావును సత్కరిస్తున్న తహసీల్దార్ గాజుల ప్రమీల

త్రిపురారం : ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించాలని ఈ డిస్ట్రిక్ మేనేజర్ దుర్గారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ శాశ్వత ఆధార్ నమోదు కేంద్రాలను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గాజుల ప్రమీలతో సమావేశమై కుల, ఆదాయ, భూ భారతి రిజిస్ట్రేషన్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఈ డిస్ట్రిక్ మేనేజర్ దుర్గారావు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు మీ సేవా, ఆధార్ నమోదు కేంద్రాలను నిర్వహించాలన్నారు.నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం తహసీల్దార్ గాజుల ప్రమీలా ఈ డిస్ట్రిక్ మేనేజర్ దుర్గా రావును మీ సేవ నిర్వాహకులతో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంతోష, జెర్రిపోతుల మారయ్య, ధనావత్ వెంకటేశ్వర్లు, తూటిపల్లి తిరుపతయ్య, రమేష్, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

మిర్యాలగూడ అర్బన్ : ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపులోని కళాభారతిలో నిర్వహించిన ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులు ఐక్యంగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవాలని సూచించారు. అనంతరం సంఘం రాష్ట్ర సలహాదారులు బీవీ కోటయ్య మాట్లాడుతూ.. పోరాటాల ఫలితంగా రిటైర్డ్ ఉత్యోగులకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు మరణానంతరం దహన సంస్కారాలకు ఖర్చులు, తార్నాక ఆస్పత్రిలో వైద్య సేవలను పొందే విధంగా ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల కమిటీ అధ్యక్షులు పాలకూరి గోపాల్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మహాసభలో సంఘం రాష్ట్ర కార్యదర్శి బుచ్చిరెడ్డి, నాయకులు సత్యం, శంకరయ్య, పీవై.రెడ్డి, రోషయ్య, జావిద్, ఉమామహేశ్వర్‌రావు, ఎల్‌కె.రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి



గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న మృతురాలి బంధువులు

మిర్యాలగూడ అర్బన్ : తమ కూతురిని అల్లుడే హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నాడని ఆ నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరుతూ మృతురాలి బంధువులు మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట ఆందోళనకు దిగారు. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం బాపన్ బాయి తండాకు చెందిన రజితను 2015లో అడవిదేవులపల్లి మండలం బాల్నెపల్లి గ్రామానికి చెందిన రమావత్ ఆంజనేయులుకు ఇచ్చి వివాహం చేశారు. వారికి ఇద్దరు కూతుళ్లు, ఆద్దరు కుమారులున్నారని తెలిపారు. కొన్ని నెలలుగా రజితను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఈ నెల 15న తమకు ఫోన్‌చేసి తీవ్ర పదజాలంతో దుర్భాషలాడాడని, రజితను చంపుతానని చెప్పాడని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఈ నెల 16 రాత్రి రజితను చంపాడని ఆరోపించారు. మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తీసుకొచ్చి ఇక్కడ వదిలేసి అతడు పారిపోయాడని ఆరోపించారు. తమ కూతురును చంపిన ఆంజనేయులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆందోళన విషయం తెలుసుకున్న వన్ టౌన్, టూటౌన్ సీఐ, రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించకుండా వాహనాలను దారిమళ్లించారు. అనంతరం మృతురాలి బంధువులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని పోలీసులు చెప్పడంతో ఆందోళన విరమించారు. కాగా మృతురాలి తండ్రి సపావత్ పరశురాములు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీజేఐపై దాడికి యత్నం అమానుషం



హాలియా : తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హాలియా : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడికి యత్నించడం అమానుషమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ అనుముల మండల అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి యత్నానికి నిరసనగా శుక్రవారం హాలియా పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం తహసిల్దార్ రఘుకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ, నాయకులు కొండలు, వెంకన్న, సైదయ్య, రాజశేఖర్, విజయ్, ప్రసాద్, జానయ్య పాల్గొన్నారు.

సీజేఐపై దాడిచేసిన వారిని అరెస్ట్ చేయాలి

వేములపల్లి : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడిచేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు పుట్టల సందీప్ మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ హేమలతకు ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. దాడి వెనుక శక్తులను సైతం గుర్తించి సమగ్ర విచారణ జరిపించి వారిని అరెస్ట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరుగు మల్లయ్య, వల్లపుదాసు నాగయ్య, పెదమాం ప్రసాద్, పగడాల నాగయ్య పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): పేద విద్యార్థుల కోసం దాతలు చేస్తున్న సాయం అభినందనీయమని రంగుండ్ల ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు దేవరకొండ సందీప్ తన సొంత ఖర్చులతో నాలుగో తరగతి చదువుతున్న 15మంది విద్యార్థులకు గురుకుల సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, చైతన్య, రజిత, రాజేష్, వెంకటరమణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

పెద్దఅడిశర్లపల్లి : దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు వడ్త్యా రమేష్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అజ్మాపురంలో సాగర్ వెనుకజలాలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కాళికామాతా విగ్రహ ప్రతిష్ఠాపనలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, గోవర్ధన్, గ్రామస్తులు కృష్ణయ్య, వెంకటయ్య, మోహన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'సాక్షి' ఎడిటర్‌పై పెట్టిన కేసులను ఎత్తివేయాలి



మిర్యాలగూడ టౌన్ : సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న జర్నలిస్టులు



హాలియా : నిరసన తెలుపుతున్న జర్నలిస్టు సంఘాల నేతలు





దేవరకొండ : నిరసన తెలుపుతున్న జర్నలిస్టు, ప్రజా సంఘాల నాయకులు

మిర్యాలగూడ టౌన్ : సాక్షి పత్రిక ఎడిటర్ ధనంజయరెడ్డిపై ఏపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని మిర్యాలగూడ జర్నలిస్టులు డిమాండ్‌చేశారు. శుక్రవారం మిర్యాలగూడ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అంతకముందుకు ఏపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు వాడపల్లి రమేష్, మహ్మద్ అస్లాం, రంగా శ్రీనివాస్, నామిరెడ్డి నరేందర్‌రెడ్డి, పుప్పాల యాదగిరి, ఖాజానాజీముద్దీన్, సునీల్, జంగా లక్ష్మణ్, కాతోజు నాగాచారి, రాచకొండ రమేష్ గౌడ్, కడియం కరుణాకర్, అశోక్, బండా వేణుగోపాల్‌రెడ్డి, వెంకన్న, బాలాజీరావు, హరీష్, రామకృష్ణ, శేఖర్, కందుల వెంకటేశ్వర్లు, మంద లక్ష్మణ్, తోఫిక్, రఫీ, ఉమర్ తదితరులున్నారు.

పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న ఏపీ ప్రభుత్వం

హాలియా : పత్రికా స్వేచ్ఛను హరించే విధంగా ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ప్రజా సంఘాల నేతలు అవుతా సైదులు, పోలే రవి, ఆకారపు నరేష్ విమర్శించారు. 'సాక్షి' దిన పత్రిక ఎడిటర్ ధనుంజయ్‌రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ శుక్రవారం సాగర్ నియోజకవర్గ కేంద్రంలోని హాలియాలో తెలంగాణ స్థూపం వద్ద జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. 'సాక్షి' ఎడిటర్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించాలని జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సంఘాల నాయకులు నాతి శ్రీనివాస్, వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి, మనాది రవీందర్, చాపల నరేందర్, కున్‌రెడ్డి బాలకోటి రెడ్డి, చీదళ్ల నరహరి, అలుగుల వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి, అట్టెం రవీందర్, కాట్రాజ్ సైదీశ్వర్, బత్తుల సూరయ్య, పెద్దబోయిన అశోక్, కోటయ్య, మాసిన జానారెడ్డి, శ్రీనివాస్, ఖరీం, జువ్విరాజు, అబ్రర్, సామాజిక కార్యకర్త ప్రభాకర్ పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

దేవరకొండ : ప్రతికా స్వేచ్ఛకు విఘాతం కలిగించేలా ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం సాక్షి దిన పత్రిక, ఎడిటర్ ధనుంజయరెడ్డిపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని బీసీ సంక్షేమ సంఘం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. సాక్షి దినపత్రికపై నిర్బంధకాండకు నిరసనగా శుక్రవారం దేవరకొండలో ఆయా ప్రజా, జర్నలిస్టు సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం, బీఆర్ఎస్వీ, రాజకీయ పార్టీల నాయకులు శ్రీనివాస్ గౌడ్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, వలమల్ల ఆంజనేయులు, వెంకటేష్, శ్రీను, యాదయ్య, లక్ష్మణ్, బాషా, భిక్షమయ్య, లక్ష్మణ్, వెంకట్, నిరంజన్, శ్రీనివాస్, ప్రభు, వెంకటయ్య, జ్యోతిబసు, పల్లె కిరణ్, అఫ్రోజ్, మహేష్, జర్నలిస్టులు కర్నాటి సైదులు, వెంకటరమణ, రాంరెడ్డి, సైదులు, చెన్నకేశవులు, మణి, రమేష్, నవీన్, ఫయాజ్, ఇలియాస్, వినయ్ ఉన్నారు.

పంటల వివరాల నమోదు తప్పనిసరి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ సరిత

అడవిదేవులపల్లి : మండలంలోని రైతులు పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి గుర్రం సరిత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025–26గాను గాను పత్తి పంట వేసిన రైతులు పత్తి అమ్ముకునేందుకు సాగుచేసిన సాగు విస్తీర్ణం వివరాలను సంబంధిత ఏఈఓ వద్ద వివరాలను సమర్పించి నమోదు చేయించుకోవాలన్నారు. నమోదు చేసే సమయంలో మొబైల్‌నంబరు సరైంది కాదా పరిశీలించుకోవాలన్నారు. పత్తి పంట వేసిన రైతులు మొబైల్ నంబరును అప్‌డెట్ చేసుకోవాలన్నారు. అదే విధంగా కౌలు రైతుల వివరాలను కూడా సంబంధిత ఏఈఓ వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రైతులు కిసాన్ యాప్ ద్వారా స్లాట్‌ను బుక్ చేసుకుంటే నేరుగా సీసీఐ ద్వారా అమ్ముకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లావణ్యతో పాటు రైతులు తదితరులున్నారు.

పోషకాహారం తీసుకోవాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): గర్భిణులు, బాలింతలు పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని మండల విద్యాధికారి కె.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని రాజవరం, కొంపెల్లి రైతు వేదికలలో నిర్వహించిన పోషణ మాసంలో భాగంగా పోషణ్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, ఆహారంలో ఎక్కువగా తీపి పదార్థాలైన నూనె, చక్కెర, ఉప్పు వినియోగం తగ్గించాల న్నారు. చిన్నారులకు అన్నప్రసాదం, అక్షరాభ్యాసం, గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వెంకాయమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి



మిర్యాలగూడ టౌన్ : బంద్‌కు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ ఉద్యోగులు

మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్రంలో శనివారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్‌కు సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆ పార్టీ దామరచర్ల మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.ఆయన వెంట పాపానాయక్, దయానంద్, శ్రీను, వెంకటయ్య, దుర్గయ్య, విజయ్ పాల్గొన్నారు.

బంద్‌కు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

బీసీ రిజర్వేషన్లను 42శాతం అమలు చేయాలని కోరుతూ శనివారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అన్నభీమోజు నాగార్జునచారి అన్నారు. బంద్‌లో బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బీసీ ఉద్యోగుల ర్యాలీ

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ బంద్‌కు మద్దతుగా శుక్రవారం రాత్రి బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘాల నాయకులు కోల సైదులు, మాలోతు దశరథనాయక్, రమేష్, కాశీ యాదవ్, గుడిపాటి కోటయ్య, మురళియాదవ్, ఉపేందర్, సోమలింగం, దయాకర్, రాజశేఖర్, అంబటి శ్రీనివాస్, పంతులునాయక్, శ్రీశైలం, వీరశేఖర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

హాలియా : 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం నిర్వహించే తెలంగాణ బంద్‌లో బీసీలందరూ భాగస్వాములు కావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుకుడాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేంత వరకు కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

బంద్‌కు మద్దతు ప్రకటించాలి

త్రిపురారం : బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం నిర్వహించే రాష్ట్ర బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలని త్రిపురారం మండల బీసీ సంఘాల నాయకులు కోరారు. శుక్రవారం బీసీ సంఘాల నాయకులు ప్రధాన సెంటర్ నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.

డిండి: రాష్ట్ర బంద్‌కు పిలుపు నిచ్చిన బీసీ సంఘాలకు మద్దతు తెలిపాలని సీపీఐ మండల కార్యదర్శి కనకాచారి శుక్రవారం ఒక ప్రకటనలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులకు సూచించారు. అలాగే బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.